# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**నియోజకవర్గ సమస్యలు సీఎం దృష్టికి ..**



**నందికొట్కూరుటౌన్, జూలై 3, ప్రభాతవార్త ః** నందికొట్కూరు నియోజకవర్గ సమస్యలను నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం విజయ వాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డిలతో పాటు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజ కవర్గంలో నెలకొన్న సమస్యల గురించి సీఎం చంద్రబాబు నాయుడుకి జయసూర్య వివరించారు. ముఖ్యంగా సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని, రైతన్నలకు గతంలో వలే సబ్సిడీలు ఇచ్చి వారికి అండగా నిలబడాలని సీఎంను కోరారు.



# సమగ్ర శిక్షలో.. సమస్యలు..!

: రిలీవ్ కాకుండా ఆబ్సెంట్‌లో ఉన్న ఏపీసి
: కలెక్టర్, డీఈవో సహా రాష్ట్ర అధికారులపై.. కోర్టులో వ్యాజ్యం
: అదే పోస్టులో కొనసాగాలని పట్టుదల

2లో

కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష విభాగంలో సమస్యలు రోజురోజుకు జటిలమవుతున్నాయి. సమస్యలు అంటే విద్యార్థులకు పుస్తకాలు లేవని కానీ... అధ్యాపకులు లేరని కానీ... భవనాలు లేవని కానీ కాదు. అధికారం కోసం జరుగుతున్న పోరాటానికి సంబంధించిన సమస్యలు. అవును సమగ్ర శిక్ష నిర్వహణకు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో సహకారం ఉన్నప్పటికీ విద్యార్థులకు సమగ్రమైన విద్యను అందించకుండా వర్గపోరుతో ఎవరికి వారు పోటీపడుతూ... సమగ్ర శిక్ష విభాగంలో సమస్యలు రేపారు. గత వారం వరకు సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్(ఏపీసీ)గా ఉన్న అధికారిణి జిల్లా కలెక్టర్, డీఈవోతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులపై కోర్టులో వ్యాజ్యం నడుపుతున్నారు.

కర్నూలు, ప్రభాతవార్త :

# విష జ్వరాలతో.. వనుకుతున్న ప్రజలు...!?



- మలేరియా, డెంగ్యూ, టైపాయిడ్ విష జ్వరాలు ప్రభలం
- కలుషితమైన నీరు త్రాగి వాంతులు, విరేచనాలు
- వార్డులలో కనిపించని సచివాలయ ఆరోగ్యశాఖ సిబ్బంది
- ఇంటింటికి తిరిగి జ్వరాల లెక్కలు పట్టుతప్పుతుంది
- పది సంవత్సరాల నుంచి ట్యాంకు శుభ్రం చేయని వైనం
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు
- బ్లీచింగ్ పౌడర్, డ్రైనేజికాల్వలు, పూడికతీతలు నిర్లక్ష్యం





**ఆత్మకూరు జూలై03,ప్రభాతవార్త:** గత రెండు వారాల నుంచి ఎస్పీజి పాలెంలో మహిళలను, పురుషులను, చిన్న పిల్లలను విష జ్వరాల భారీన పడి వనుకు పుటిస్తుంది. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి కలుషితం అవుతున్న నీటిని త్రాగకుండా మంచినీటి పైప్పులైన్లు ఇవ్వాలని కాలనీల ప్రజలు అధికారులకు విన్నవిస్తున్నారు. సచివాలయ ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి విష జ్వరాలు ఉన్నాయా లేదా అనే వివరాలు అడిగి తెలుసుకోవాల్సి నప్పటికి అటూ వైపు కన్నెత్తిచూడడం లేదు. కేవలం పేపర్ ప్రకటనలకు మాత్రం పరిమితమైయ్యారే తప్పా ఇంటింటికి తిరిగి ఏ ఇంట్లో ఆనారోగ్యంతో బాదపడుతున్నారే వివరాలు సేకరించడంలో విఫలమైయారని చెప్పవచ్చు. ప్రజలను వాతవరణం మార్పులచే విష జ్వరాలు అధికంగా ఉండడంతో డెంగ్యూ, చికెన్‌గూన్య, మలేరియా, టైపాయిడ్‌త పాటు ఇతర విష జ్వరాలు అధికమవుతూ ప్రజలను భయందోళనకు గురి చేస్తున్నాయి. కనీసం వార్డులలో డ్రైనేజి కాల్వలో బ్లీచింగ్ పౌడర్ చల్లలేని స్థితిలో మున్సిపల్ అధికారుల పరిపాలన కొనసాగుతుందని చెప్పవచ్చు. ఇప్పటికైన అధికారులు, ఆరోగ్యశాఖ సిబ్బంది స్పందించి విష జ్వరాలతో వనుకుతున్న ప్రజలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందించేందుకు ఇంటింటికి తిరిగి సర్వేలు కొనసాగించాలని పలువురు వాపోతున్నారు. ఎస్పీజిపాలెంలో పది సంవత్సరాల నుంచి శుభ్రం చేయని మంచినీటి ట్యాంకు.. చుట్టు దోమలు, డ్రైనేజి నీరు మరోవైపు మురుగులో...

• వివరాలు 2లో

మంచం పట్టిన విష జ్వరాలతో వనుకుతున్న ప్రజలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందించేందుకు సచివాలయం సిబ్బంది కనుచూపు మేర కనిపించడంలేదని చెప్పవచ్చు. ముఖ్యంగా ఎస్పీజిపాలెం, ఎబిఎంపాలెం కాలనీలలో మలేరియా, డెంగ్యూ, టైపాయిడ్ విష జ్వరాలతో రోజు రోజుకు ప్రభలం అవుతున్న జ్వరాలతో పిల్లపాపాలతో తలడిలిపోతున్న ఒకవైపు కలుషితమైన నీరు త్రాగి వాంతులు, విరేచనాలు, జ్వరాలు వంటికి అధికమవుతున్నప్పటికి డ్రైనేజి కాల్వలు నీరు పైప్పులైన్‌ల ద్వారా రావడంతో రెండు కాలనీలలో జ్వరాలతో అధికంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం మున్సిపల్ అధికారులు డ్రైనేజి కాల్వలు పూడిక తీతలు తీసి బ్లీచింగ్ పౌడర్ చలే కార్యక్రమాని మరిచారని చెప్పవచ్చు. గత కొన్ని రోజుల నుంచి ఆత్మకూరు పట్టణంలో ఊరి చివరన ఉన్న కాలనీలు కావడంతో దాదాపు పది సంవత్సరాల నుంచి మంచినీటి ట్యాంకును శుభ్రం చేయడంలో అధికారుల నిర్లక్ష్యం ఎంతో ఉందో చెప్పవచ్చు. నీళ్లు త్రాగే సమయంలో దుర్వాసన రావడం పైపులైన్‌లు లికేజి ఉండడం డ్రైనేజి కాల్వలో వాల్ ఉండడంతో మొత్తం లికేజి అయి ఇంటింటికి కలుషితమైన నీరు త్రాగడంలో వాంతులు, విరేచనాలు, విష జ్వరాలు అధికమవుతున్నాయని చెప్పవచ్చు.

## న్యాయశాఖ మంత్రి ఫరూక్‌ను కలిసిననూతన కలెక్టరు



**నంద్యాల, జూలై 3,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టిసంక్షేమ శాఖ మంత్రి అయిన యన్‌యండి ఫరూక్‌ను నంద్యాల జిల్లా కలెక్టరుగా బదలీపై వస్తున్న రాజకుమారి మర్యాదపూర్వకము కలిశారు . నంద్యాల. జిల్లా కలెక ్టరుగా కొనసాగుతున్న డాక్టరు కె.శ్రీనివాసులను బదలీ చేస్తు గుంటూరులో జేసిగా కొనసాగుతున్న రాజకుమారి నంద్యాల జిల్లా కలెక్టరుగా మంగళవారము ఉత్వర్వులు జారీ చేశారు. దీనితో బుధవారము మధ్యహ్నాము అమరావతిలో ఉన్న న్యాయశాఖ మంత్రి యన్‌య్డఇ ఫరూక్‌ను కలెక్టరు రాజకుమారి కలిశారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కింద స్థాయిఅదికారులను సమన్వయ పరుచుకుని చక్కటి పరిపాలన అందించాలని సూచించారు. అమావాశ్యఅయిన తర్వాత కలెక్టరు రాజకుమారి పదవి బాద్యతులు చేపట్టేఅవకాశం ఉన్నట్లు సమాచారం

## అతిసారా వ్యాధిని అరికడదాం

**- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రాణాంతకమైన అతిసారా వ్యాధిని అరికట్టెదుకు ప్రజల్లో అవగాహన తీసుకురావాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణంలోని డేనియల్‌పురం సెయింట్ జోసఫ్ బాలికల పాఠశాలలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టరు శ్రీనివాసులు, మాజీ న్యాయశాఖ మంత్రి ప్రతాపరెడ్డితో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అతిసారా వ్యాధి ద్వారా సంభవించే మరణాలను అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం డయేరియా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. జూలై 1 నుండి ఆగష్టు 31 వరకు అతిసారా వ్యాధిపై విస్తృతస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించి ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితర వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి అతిసారా వ్యాధి పట్ల మరియు ఓఆర్ఎస్ ద్రావణం తయారుచేసే విధానంపై అవగాహన కల్పిస్తారన్నారు. వైద్యసిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా డయేరియాతో మరణాలు సంభవించకుండా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టరు శ్రీనివాసులు మాట్లాడుతూ అతిసారా వ్యాధి నివారణలో వైద్య సిబ్బంది ఆరడ్ల్యుఎస్, ఐసిడిఎస్, పంచాయితీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు,పరిసరాలను, మురికి కాల్వలను, తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు ప్రతిరోజు క్లోరినేట్ చేసిన నీటిని సరఫరా చేయాలన్నారు. అతిసారా వ్యాధి ఎలా వస్తుంది, నివారణ, ఓఆర్ఎస్ ద్రావణం ఉపయోగించే విధానం తదితరాల అన్నింటిపైనా అవగాహన కల్పించాలన్నారు. 0-05 పిల్లల తల్లిదండ్రులకు డయేరియా లక్షణాలపై పూర్తి అవగాహన తీసుకురావాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించి శుద్ధమైన నీటిని మాత్రమే సేవించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా.జప్రూళ్ళ, ఐఎంఏ అధ్యక్షులు డా.రవికృష్ణ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య రాకుండా చూడండి

: జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టుల పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వండి
: ఇరిగేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమీక్ష



**కర్నూలు, జూలై 03, ప్రభాతవార్త :** జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టుల పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జలవనరులు, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టిబిపి ఎల్ ఎల్ సి, ఆలూరు బ్రాంచ్ కెనాల్, కేసీ కెనాల్, హంద్రీ నీవా, సంజీవయ్య సాగర్ (గాజుల దిన్నె ప్రాజెక్ట్), వేదవతి, ఆర్డీఎస్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి బ్యారేజి(సుంకేసుల బ్యారేజి), గూగుల్ మ్యాప్‌ల ద్వారా పరిశీలించి జిల్లా కలెక్టర్ కూలంకషంగా తెలుసుకున్నారు..తుంగభద్ర ఎల్ఎల్సీ కెనాల్ ఎక్కడ ప్రారంభం అయింది,ఎక్కడ ఎండ్ అవుతుంది, దాని నుండి మన జిల్లాకు ఎంత మేర నీటిని విడుదల చేస్తున్నారు, కర్నూలు నగరం తాగునీటి అవసరాలు ఎలా తీరుస్తున్నారు అన్న విషయాలను జలవనరుల శాఖ ఎస్ఈని అడిగి తెలుసుకున్నారు. తుంగభద్ర ఎల్ఎల్సీ కెనాల్ ద్వారా జిల్లాలోని 194 గ్రామాల్లో 1,51,134 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని, తాగునీటిని కూడా అందించడం జరుగుతోందని, తుంగభద్ర డ్యాం నీటి లభ్యతను బట్టి నీటిని కేటాయించడం జరుగుతోందని ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు. అలాగే సుంకేసుల బ్యారేజ్ నీటి సామర్థ్యం, సంజీవయ్య సాగర్ సామర్థ్యం పెంపు పనులు, కేసీ కెనాల్ ద్వారా ఆయకట్టు వివరాలు, హంద్రీ నీవా పనులు,వేదవతి ప్రాజెక్టు, ఆర్డీఎస్ ప్రాజెక్టు పనులు ఎంతవరకు జరిగాయి, 68 చెరువుల నిర్మాణ పనులను ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి సమస్యలు ఏమున్నాయి, ఆర్థికంగా నిధుల అవసరం, ప్రభుత్వం నుంచి కావలసిన అనుమతులు, అంతర్రాష్ట్ర సమస్యలు, ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి గురించి సమగ్రంగా నివేదిక ఇవ్వాలని ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదల పై చర్చించేందుకు ప్రజా ప్రతినిధులతో చర్చించి ఐఎబి సమావేశం ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు. త్రాగు నీటి పథకాలను ప్రజలకు ఇబ్బంది లేకుండా సక్రమంగా నిర్వహించడం తో పాటు నీటిని ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. త్రాగు నీటి పథకాలకు సంబంధించిన ఇరిగేషన్ సోర్సెస్ వివరాల నివేదికలను, మ్యాపులను సిద్ధం చేయాలని పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.. జల్ జీవన్ మిషన్ లో భాగంగా ఇప్పటివరకు 1026 పనులు పూర్తి చేయడం జరిగిందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పనులుపై.. అధికారులను నీలదిసిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు. జూలై03ప్రభాతవార్త:** వైసిపి పాలనలో గ్రామాల్లలో మౌలిక వసతలు కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం చేశారని అలాంటి ఆటలు ఇక సాగవని పనిచేసే అధికారులే ఉండాలని శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుదువారం స్థానిక ఎంపిడిఓ సమావేశ భవనంలో అధికారులతో సమీక్ష సమావేశాని ఏర్పటుచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 రోజులో ప్రతి గ్రామానికి గ్రాగునీరు, పరిశుభ్రత, కరెంటు సమస్యలు లేకుండా చేయాలని అదికారులను అదేశించారు. గత ప్రభుత్వంలో ఎక్కడ కూడా వారి పాలనలో 2 కీలో మీటర్ల రోడు కూడా వేసిన పాపనా లేదనానరు. కాంట్రాక్టర్లు కూడా వేసిన టెండర్లలో పనులు నీర్లక్ష్యం చేస్తే వారికి నోటిసులును ఇవ్వలని అధికారులకు అదేశాల జారిచేశారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## రైలు కిందపడి ఇద్దరు దుర్మరణం



**నంద్యాల క్రైం, జూలై 3, ప్రభాతవార్తః** సిఆర్‌పిఎఫ్ పోలీస్ నంద్యాల రైల్వే పరిధిలో ప్రమాదవశాత్తు ఇద్దరు రైలు కిందపడి దుర్మణం చెందారు. సిఆర్‌పిఎఫ్ వివరాల మేరకు గతరాత్రి గుంతకల్లు నుండి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు రైలుడోర్ వద్ద ఒకరు ప్రమాదవశాత్తు కాలుజారీ కిందపడ్డారు. అతనిని కాపాడబోయి మరో వ్యక్తి రైలుకిందపడి అక్కడికక్కడే మృతిచెందారని సిఆర్‌పిఎఫ్ పోలీసులు తెలిపారు. మృతుల వద్ద అధారాలను బట్టి నార్త్‌ఇండియన్‌గా గుర్తుంచారు. ఈఘటనపై నంద్యాల జిఆర్‌పి పోలీసులు,త్రీటౌన్ పోలీసులు విచారణ చేశారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అన్ని పార్టీలకు అతితంగా పొదుపు సంఘాలను అభివృద్ధి చేస్తా..

- శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి
- పట్టణంలో వెలుగు కార్యాలయంలో మహిళలతో ముఖాముఖి



**ఆత్మకూరు జూలై03,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో అన్ని పార్టీలకు అతితంగా పొదుపు సంఘాలు, గ్రామైఖ్య సంఘాలను అభివృద్ధి చేసే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తాందని నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో గ్రామాలు, పట్టణాల పొదుపు సంఘాల లీడర్లతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ పార్టీలను పక్కన పెట్టి చిన్న పొదుపు సంఘాల గ్రూపుల నుంచి పెద్దపొదుపు సంఘాల గ్రూపుల వరకు అభివృద్ధి చేసుకునే విదంగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని సూచించారు. పార్టీలను చూపించుకుంటూ పొదుపు సంఘాల మహిళలు రాజకీయాలు చేస్తే ఎంతటి వారినైన దూరంగా పెట్టడం ఖాయమని అన్నారు. నియోజకవర్గంలో పొదుపు మహిళలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, సబ్సిడి రుణాలు ఇప్పించే విదంగా మీ అన్న తోడుగా ఉన్నాడని అక్క, చెల్లెమ్మలు గుర్తించుకోవాలని తెలిపారు. అన్ని పార్టీలకు అతితంగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నియోజకవర్గంలోని అక్కచెల్లెమ్మలకు మరోసారి చంద్రన్న అందించే పసుపు కుంకుమ్మ కానుకలతో పాటు సబ్సిడి గ్యాస్ సీలిండరులు, 18 సంవత్సరాలు దాటిన మహిళలకు రూ.1500లు వారి అకౌంట్ జమ చేయబోతున్నామని గుర్తు చేశారు. ఏదైన తప్పు ఒప్పులు ఉంటే సరిదిద్దుకోని అందరిని కలుపుకోని రాజకీయాలు పక్కన పెట్టి మహిళలందరు చైతన్యంతో ముందుకు వెళ్లి తమ పొదుపు సంఘాల బలోపేతం చేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, పట్టణ అధ్యక్షులు జట్ట.వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, వంగాల శివరామిరెడ్డి, మైనార్టీసెల్ నాయకులు కలిముల్లా, వార్డు కౌన్సిలర్లు బోరువెల్ రహిమాన్, మిట్టకందాల మహ్బూతుల్లా, మెప్మా టిఎం వెంకటేశ్వర్లు, సీఓ హుసేన్‌బి, పొదుపు మహిళలు ఉమాదేవి, సరళ, శిరిష, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి గడ్కరీని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు హాస్పిటల్, జూలై 3, ప్రభాతవార్త ః** కర్నూలు జిల్లా అభివద్దే ధ్యేయంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ముందుకెళ్తున్నారు. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొంటున్న నాగరాజు జిల్లా అభివృద్ధికి సహకరించాలంటూ పలువురు కేంద్ర మంత్రులను కలుస్తు అభ్యర్థిస్తున్నారు. బుధవారం ఢిల్లీ కేంద్ర రోడ్డు, రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసి ఎంపీ కర్నూలు టు బళ్లారికి హైవే రోడ్డు నిర్మించాలని కర్నూలు టోల్‌గేట్ నుండి పంచలింగాల గ్రామం వరకు సర్వీసు రోడ్డును విస్తరణ చేయాలని అలాగే వెంకటరమణ కాలనీ అండర్‌పాస్ వద్ద సర్వీసు రోడ్డును విస్తరణచేపట్టాలని గడ్కరీకి వినతిపత్రం సమర్పించారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ పేర్కొన్నారు. కర్నూలు టు బళ్లారి హైవే రోడ్డు విస్తరణకు హామి ఇచ్చినట్లు తెలిపారు.



# సమగ్ర శిక్షలో.. సమస్యలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

పాఠశాలకు పుస్తకాలు, యూనిఫామ్ కిట్లు అందించడంతోపాటు, నాడునేడు, స్కూల్ భవనాలకు మెరుగులు దిద్దడం, మరమ్మత్తుల చేయడం, నూతన తరగతి గదులు నిర్మించడం లాంటి పనులు చేయడంతో పాటు, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల నిర్వహణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఆయా పనులకు సంబంధించి పెద్ద పెద్ద మొత్తాలలో నిధులు వస్తుంటాయి. ఒక్క నాడు నేడు బడ్జెట్ కోట్ల రూపాయల్లో జిల్లాకు వచ్చింది. అదే విధంగా ఇతర పనులకు సంబంధించి కూడా సమగ్ర శిక్షలో ఎప్పుడు భారీ నిధులతో పనులు జరుగుతుంటాయి. అలాంటి సమగ్ర శిక్షలో వర్గ పోరు రాజ్యమేలుతోంది. గత వారం రోజుల వరకు అక్కడ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్(ఏపీసీ)గా పనిచేసిన అధికారికి జిల్లా విద్యాశాఖాధికారికి మధ్య విభేదాలు వచ్చాయి. అయితే సమగ్ర శిక్ష విభాగానికి ఏపీసి జిల్లా అధికారిగా ఉన్నప్పటికీ.. డీఈఓ మానిటరింగ్ కూడా ఉంటుంది. గతంలో ఇక్కడ పనిచేసిన డీఈఓ రంగారెడ్డి సమగ్ర శిక్ష విభాగానికి సంబంధించి ఏ విషయాన్ని పట్టించుకునే వారు కాదు. ప్రస్తుతం ఉన్న డీఈవో ఏదైనా రూల్ ఈజ్ రూల్... రూల్ ఫర్ ఆల్ అంటూ మొండిగా వ్యవహరిస్తారు. దీంతో డిఈవో విభాగానికి సమగ్ర శిక్ష విభాగానికి మధ్యలో చిన్నపాటి విభేదాలు వచ్చాయని విద్యాశాఖ సంబంధించిన వారు చర్చించుకుంటున్నారు. సమగ్ర శిక్ష విభాగంలో మార్పులు చేర్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. డిప్యూటేషన్ పై సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగుల డిప్యూటేషన్ సమయం అయిపోయినప్పటికీ అక్కడే కొనసాగుతుండడం, వారికి జీతాలు ఇవ్వడంలో కూడా సరైన అధికారిక పత్రాలు లేకపోవడం జరిగాయి. దీంతో డిఇఓ అలాంటి వారందరినీ డిప్యూషన్ రెన్యువల్ చేయించుకుంటారా ? లేక రిలీవ్ అవుతారా ? అని ప్రశ్నించారు. ఆ విషయంలో డీఈవో పట్ల కొందరు ఉద్యోగులకు వ్యతిరేకత వచ్చింది. అయినప్పటికీ డీఈవో కలెక్టర్‌కు విషయం వివరించి కలెక్టర్ ఆదేశాలతో వారిని రిలీవ్ చేశారు.

ఏపీసి కూడా రెవెన్యూ విభాగం నుంచి ఎస్ఎస్ఏకు వచ్చారు. అయితే ఎన్నికలకు ముందే ఆమెను ట్రాన్స్ఫర్ చేస్తూ రాష్ట్ర ఎస్పిడి నుంచి ఆదేశాలు వచ్చాయి. తనను రిలీవ్ చేయవద్దని ఏపీసి కలెక్టర్ను కోరగా... ఎన్నికల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ సైతం ఆమెను రిలీవ్ చేయలేదు. అందుకు సంబంధించి కేవలం మౌఖిక సూచనలు మాత్రమే ఇచ్చారు. అయితే ఆమె ట్రాన్స్ఫర్ ఆర్డర్స్‌ను ఎస్పిడి క్యాన్సిల్ చేయలేదు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆమె ట్రాన్స్ఫర్ ఆర్డర్ క్యాన్సిల్ చేయకపోవడంతో రిలీవ్ కావలసి ఉందని డీఈవో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాడు. ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ మేరకు రిలీవ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ మేరకు డీఈవో ఏపీసికి రిలీవ్ ఆర్డర్స్‌ను మెయిల్ ద్వారా పంపించారు. అయితే రిలీవ్ ఆర్డర్స్ పంపిన మరుసటి రోజు ఏపీసి వచ్చి కార్యాలయంలో కూర్చున్నారు. అది కాస్త వివాదంగా మారింది. ఏది ఏమైనా రిలీవ్ ఆర్డర్స్ పంపిన తర్వాత కూడా ఆమె ఒక రోజు ఆఫీస్ లో కూర్చుని కొన్ని ఫైల్స్‌లో సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో డి ఈ ఓ కార్యాలయ సిబ్బంది ఏపీసి చాంబర్కు తాళం వేశారు. ఆమె అప్పటినుంచి ఆఫీసుకు రాలేదు సరి కదా రిలీవ్ కూడా కాలేదు. గత నెల 24వ తేదీ ఆమెను రిలీవ్ చేయగా ఇప్పటివరకు ఆమె రిలీవ్ కాలేదు అంటే సాధారణంగా ఆబ్సెంట్‌లో ఉన్నట్లు పరిగణించాల్సి వస్తుంది.

సమగ్రశిక్ష వివాదాలపై కొందరు రాష్ట్ర నాయకుల వద్దకు వెళ్లినట్లు.. తమ ట్రాన్స్ఫర్లు ఆపాలని కోరినట్లు సమాచారం. అయితే తాజాగా ఏపీసి కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీతో పాటు సమగ్ర శిక్ష ఎస్పిడి, జిల్లా కలెక్టర్, డీఈఓలను ప్రతివాదులుగా చూపుతూ కోర్టులో ఆమె పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది. అయితే ఆ విషయంపై కోర్టు నుంచి ఇంకా ఎవరికీ ఎలాంటి నోటీసులు రాలేదు. ఏది ఏమైనా ఒక ఆర్డిఓ స్థాయి అధికారి రిలీవ్ కాకుండా ఆబ్సెంట్‌లో ఉండటంతో పాటు తన రిలీవ్ చేసిన ఆదేశాలు చెల్లవంటూ వ్యాజ్యం నడపడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ విషయం పట్ల సమగ్ర శిక్షలో కొందరు ఉద్యోగులు ఏపీసీ పక్షాన మాట్లాడుతుండగా కొందరు డిఈఓ పక్షాన మాట్లాడుతున్నారు. ఏది ఏమైనా వివాదం ముదిరి కోర్టుకు చేరింది. ఈ వ్యవహారాన్ని అధికారులు సమన్వయంతో పరిష్కరిస్తారా లేక కోర్టు నిర్ణయానికి వదిలేస్తారా అనే విషయం వేచి చూడాల్సిందే...

## విష జ్వరాలతో.. వనుకుతున్న ప్రజలు...!?

(మొదటి పేజీ తరువాయి ) :

నలుగుతున్న దళిత వాడ కాలనీలో మున్సిపల్ అధికారులు చిన్నచూపు చూడడం అంటే ఇదేమరి. 2013లో మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి కాలనీ ప్రజలకు ట్యాంకు నీళ్ల ఉండాలని వాటిని నిర్మించారు. అయితే ట్యాంకులో నీళ్ల రావడం ఆ నీరును వివిదకాలనీలకు సరఫరా చేస్తున్నారే తప్పా వాటిని శుభ్రం చేసి ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ వేయడం లేదని చెప్పవచ్చు. ఇందులో కోతులు, కుక్కలు ట్యాంకు పైకి ఎక్కి నీళ్లలో ఉన్న వాటిని ప్రజలకు కలుషితమైన నీటిని అందించడం జరుగుతుంది. ఇలాంటి వాటిపై మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని అర్థం కావడంలేదు. కాలనీ ప్రజలకు మంచినీటి నుంచి పంట పొలాల నుండి నీరు అందించేందుకు పైప్పులైన్‌లు ఏర్పాటు చేసిన అధికారులు, పాలకులు అతిఉత్సహం చూపించి చివరకు ప్రజల ప్రాణాలను తీసేవిదంగా కలుషితమైన నీటిని పైప్పులైన్‌ల ద్వారా వదిలి ఆనారోగ్య పాలకు గురి చేసిన బాద్యత మున్సిపల్ అధికారులదే నని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి చుట్టు డ్రైనేజి కాల్వలు మద్యలో మంచినీటి ట్యాంకు ఉండడంతో కలుషితమైన నీటిని త్రాగి ప్రజలు విష జ్వరాల పడుతునే ఉన్నారు.

## 150సంవత్సరాల తర్వాత నల్లమలల్లో అరుదైన విశేషము

నంద్యాల, జూలై 3,ప్రభాతవార్తప్రతినిధి :



నల్లమల అడవుల్లో 150 ఏండ్ల తరా ్వత అరుదైన విశేషము స ంచరించకుంది అదేమంటే అడవి దున్నపోతు నల్లమల్లో కలినిపించడము పెద్ద విశేషము.గతంలో నల్లమల్లట్ల అంటే దాదాపు 150సంవతసరాల క్రితము కనిపించే అడవి దున్నపోతు ఇప్పుడు మళ్లీ మంగళవారము సాయంత్రము కనిపించింది. నెల రోజుల క్రితము అత్మకూరు అటవీత డివిజన్‌లోపరిదిలో దీన్ని గుర్తించారు. వెంటనే వీడియో పోటోలు తీసిన సిబ్బంది విషయాన్ని ఉన్నతాదికారుల వద్దకు చేరవేశారు. తాజాగా మళ్లీ వెలుగోడు రేంజ్‌లో మంగళవారము సాయంత్రము అడవిదున్న కనిపించింది. నాగార్జునసాగరు శ్రీశైలం పులుల అభయారణ్యాం అత్మకూరు రేంజ్‌డిప్యుటి డైరెక్టరు సాయిబాబా మాట్లాడుతూ ఇన్నేళ్ల తర్వాత అడవిదున్న కనిపించడము అశ్చర్యం కలిగించే విషయమన్నారు. పెద ఒదపులులు,ఏనుగులువంటి బారీ జంతువులుసుదూర ప్రాంతాలకు తరలి వెళ్లడబము సర్వసాదారణమే కాని ఈ అడవి దు8న్న మైదానాన్ని దాటుకుని నల్లమలకు చేరి ఉంటుందని వెల్లడించారు.

## ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ప్రవేశాలకు ప్రారంభం

: విద్యార్థినీ, విద్యార్థులకు వసతిగృహా ఏర్పాటు

: డిగ్రీ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ఉచితం : కళాశాల ప్రిన్సిపల్ జిష్ణునాగ్ విజయ్

ఆత్మకూరు జూలై03,ప్రభాతవార్త: ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024 – 25 సంవత్సరంలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ప్రవేశాలు ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ జిష్టునాగ్ విజయ్ బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే కోర్సుల వివరాలు ఎన్‌సిసి, ఎన్ఎస ఎస్, జోహార్ విజ్ఞాన్ కేంద్రం, స్కిల్ డౌలప్‌మెంట్, ఏపి ఎస్ఎస్‌డిసి, స్కీల్ హబ్‌తో పాటు బిఏ పొలిటికల్ సైన్సు హిస్టరి బిఏ పోటికల్ సైన్సు ఎకానామిక్స్, బికామ్ కంప్యూటర్ అప్లికేషన్ ఎకానామిక్స్ బికాం కంప్యూటర అప్లికేషన్, కామార్స్ బిఎస్సీ పిజిక్స్ కంప్యూటర్ సైను ్స, బిఎస్సీ పిజిక్స్ కెమెస్ట్రీ, బిఎస్సీ పిజిక్స్ మ్యాథమ్యాటిక్స్, బిఎస్సీ కంప్యూటర్ పిజిక్స్, బిఎస్సీ కంప్యూటర్ సైన్సు కెమెస్ట్రీ, బిఎస్సీ కంప్యూటర్ సైన్సు మ్యాదమెటిక్స్, బిఎస్సీ జూవాలజి కెమెస్ట్రీ, బిఎస్సీ జువాలాజి బాటని కోర్సులకు రిజిస్ట్రేషన్ ఉచితంగా ఆన్‌లైన్‌లో ఉంచడం జరిగిందన్నారు. ఈనెల 10వరకు విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని వివరించారు.

## ఎరువులు అదిక ధరలకు అమ్మితే చర్యలు-ఏడిఏ



కోవెలకుంట్ల, జూలై 3,ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ అరంభము అయిందని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువులు అదిక దరలకు అమ్మితే చర్యలు తప్పవని ఎడిఎ సుదాకరు చెప్పారు. బుదవారము స్థానిక ఎడిఎ కార్యాలయంలో ఎఓ నిరంజన్ నేతృత్వంలో ఎరువులు డీలర్లతో సమావేషము నిర్వహించారు. ఈసందర్భముగా ఎడిఎ మాట్లాడుతూ ఖరీప్ అరంభము అయిందని రైతుల అవసరానలు అసరాగా చేసుకుని ఎరవులను అదిక రేట్లకు విక్రయిస్తే కఠినమైన చర్యలుంటాయని చెప్పారు. అలాగే నాణ్యమైన ఎరువులను విక్రయించాలని వాటితో పాటు బిల్లు ఖచ్చితంగా ఇవ్వాలని చెప్పారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రతిఒక్కరు సహకరించాలి



– సీఐ గంటా సుబ్బారావు

బనగానపల్లె, జూలై 3, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు ప్రజలతోపాటు షాప్ యజమానులు సహకరించాలని బనగానపల్లె రూరల్ సీఐ గంటా సుబ్బారావు బుధవారం కోరారు. ఈ సందర్భంగా సీఐ గంటా సుబ్బారావు మాట్లాడుతూ పట్టణంలోని జీఎం టాకీస్ సర్కిల్, ఆస్థానం, పోలీస్ సర్కిల్ ఆఫీస్, పాతబస్టాండ్‌తోపాటు పొట్టిశ్రీరాముల సర్కిల్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులకు వచ్చే ద్విచక్రవాహనదారులు రోడ్డు పై వాహనాలను నిలుపుతుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులకు సంబంధించిన యజమానులతో సమావేశమై ఒక వారం రోజులు రోడ్డుకు కుడి వైపున, మరో వారం రోజులపాటు రోడ్డుకు ఎడమ వైపు వాహనాలు నిలుపుకునేలా చూడాలని షాపుల యాజమానులకు సీఐ సూచించారు. అలాగే ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, వీఐపీ, వీవీఐపీ వాహనాలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని చెప్పారు. దీంతో షాపు యజమానులు వన్‌సైడ్ పార్కింగ్ ఏర్పాటు చేస్తామని సీఐకి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా షాపుల యజమానులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటికి మొదటి విడత విద్యార్థుల ప్రాదమిక జాబితా విడుదల

నంద్యాల విద్య, జూలై 3, ప్రభాతవార్తః రాష్ట్రంలో త్రిబుల్ ఐఐటికి ఎంపికై మొదటి జాబితాను బుధవారం రాత్రి విడుదల చేశారు. పదవ తరగతిలో పాస్ అయిన విద్యార్థులు రాష్ట్రంలోని త్రిబుల్ ఐఐటి కళాశాలలై శ్రీకాకుళం, న్యూజీవీడు, ఇడుపులపాయ, ఒంగోలు కళాశాలల్లో ప్రవేశాలకై దరఖాస్తు చేసుకున్నారు. 4,300 సీట్ల కోసం సుమారుగా 48 వేల మంది విద్యార్థులు ధరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో మొదటి విడతగా 1404 మంది విద్యార్థులను మొదటి విడతగా ఎంపిక చేశారు. అత్యధిక మార్కులు కలిగి గ్రామీణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థులకు మొదటి విడతగా ప్రవేశాలు కల్పించారు. ఇంటిగ్రేటెడ్ బి టెక్ 6 సంవత ్సరాల కోర్సు ఈ కళాశాలల్లో చదివేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువగా అసక్తి చూపుతున్నారు. ఇంకా మూడు విడతలుగా విద్యార్థుల ఎంపి జరనుంది.

## టెట్, డిఎస్సీ తేదిల్లో మార్పులు

– మరింత సమయం ఇచ్చిన ప్రభుత్వం

నంద్యాల విద్య, జూలై 3, ప్రభాతవార్తః టెట్, మెగా డిఎస్సీ అభ్యర్థుల అభ్యర్థన మేరకు పరీక్షల కోసం సన్నద్ధం అవ్వడానికి మరింత సమయం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉత్తర్వులు జారీచేశారు.ఎన్నికల్లో హామి ఇచ్చిన మేర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 16,347 పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ ఫైల్‌పై సంతకం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామిమేర ఈ మొత్తం ప్ర క్రియను 6 నెలలో పూర్తిచేసేందుకు రంగం సిద్దం చేసింది ప్రభుత్వం. అయితే నూతనంగా బిఈడి, డిఈడి పూర్తి చేసుకున్నవారికి కూడ మెగా డిఎస్సీ రాసేందుకు అవకాశం కల్పించేలా టెట్ నిర్వహించాలని వచ్చిన అభ్యర్థనలు పరిగణలోకి తీసకొని టెట్ నిర్వహించడానికి నోటిఫికేషన్ జారీచేసింది. టెట్, మెగా డిఎస్సీ పరీక్షలకు సన్నద్దం అవ్వడానికి తమకు మరింత సమయం ఇవ్వాలని అభ్యర్థనలు, వివిధ విద్యార్థి యువజన సంఘాలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల అభ్యర్థన మేరకు మంత్రి విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్నతరువాత అభ్యర్థులు పరీక్ష రాయడానికి సన్నద్ధం అవ్వడానికి టెట్ పరీక్ష నిర్వహణకు 90 రోజులు, మెగా డిఎస్సీ నిర్వహణకు 90 సమయం ఇవ్వాలని నిర్ణయించింది. త్వరలో టెట్, మెగా డిఎస్సీ నిర్వహణకు కొత్తతేదిలను ప్రభుత్వం ప్రకటించనుంది.

## నూతన పరికరాలతో మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు

– గ్రామ ప్రజలకు నాణ్యమైన మినరల్ వాటర్ అందిస్తాం

బనగానపల్లెరూరల్, జూలై 3, ప్రభాతవార్త:



బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో రూ.2లక్షలు విలువచేసే నూతన పరికరాలతో గ్రామంలోని వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు పూర్తి చేసినట్లు యాగంటిపల్లె గ్రామ ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి పేర్కొన్నారు. తద్వారా గ్రామంలోని ప్రజలకు నాణ్యమైన మినరల్ వాటర్ అందజేయాలని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బండి మౌలీశ్వరరెడ్డి మాట్లాడుతూ 2015 సంవత్సరంలో బీసీ జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో యాగంటిపల్లె గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించడం జరిగిందని 2019 వరకు గ్రామంలోని ప్రజలకు నాణ్యమైన మినరల్ వాటర్ అందజేయడం జరిగిందన్నారు. ఈ మేరకు 2019సంవత్సరంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలోని కొందరు వైకాపా నాయకులు కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వాటర్ ప్లాంట్‌ను స్వాధీనం చేసుకుని 2019 నుండి 2024 వరకు తూతూ మంత్రంగా నాణ్యమైన మినరల్ వాటర్ అందించకుండా చేయడం జరిగిందని మినరల్ వాటర్ సరిగాలేకపోవడంతో గ్రామంలోని ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురై బనగానపల్లె పట్టణానికి వెళ్లి మినరల్ వాటర్ తెచ్చుకునే పరిస్థితి నెలకొనిందన్నారు. కాగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు ఎమ్మెల్యేగా మరియు రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా బీసీ జనార్దన్‌రెడ్డి విజయం సాధించిన మరుక్షణమే గ్రామంలో నాణ్యమైన మినరల్ వాటర్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం రూ.2లక్షలు విలువ చేసే పరికరాలు శిథిలావస్థకు చేరుకోగా వాటి స్థానంలో నూతన పరికరాలను అమర్చి మరమ్మతులు చేపట్టడం జరిగిందని ఆయన తెలియజేశారు. దీంతో గ్రామంలోని ప్రజలందరికి నాణ్యమైన మినరల్ వాటర్ అందజేయడం సాధ్యమవుతుందన్నారు. కావునా గ్రామంలోని ప్రజలందరూ ఈ మినరల్ వాటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని బండి మౌలీశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నంద్యాల నాగేశ్వరరెడ్డి, సోమన్నగారి శంకర్‌రెడ్డి, సోమన్నగారి మహేశ్వరరెడ్డి, దూదేకుల ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం జీవితాన్ని ఉన్నతీకరిస్తుంది

– అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్



ఆదోని రూరల్,జూలై 3,ప్రభాతవార్త : సాహిత్యం జీవితాన్ని ఉన్నతీకరిస్తుందని అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక అక్షర శ్రీ కళాశాలలో యువత సాహిత్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సభకు కె ప్రహ్లాద అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వల్లూరు శివప్రసాద్ యువత,విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు,యువకుల్లో శాస్త్రీయ దృక్పథం నేడు కొరవడుతుందని సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా వారిలో ఈ యొక్క శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవచ్చుననే ఆలోచనతో అభ్యుదయ రచయితల సంఘం విద్యార్థి యువకులను చైతన్యం కలిగించడానికి ఇలాంటి సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. ఈరోజు మత విద్వేషాల పట్ల గాని రాజకీయ అవినీతిని గాని యువత,విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరాన్ని సాహిత్యం నొక్కి చెబుతుందని అందుకే పుస్తకాల పఠనం సాహిత్య అధ్యయనం ప్రతిఒక్కరూ అలవరచుకోవడం ద్వారా ఉన్నతమైన సమాజాన్ని తీర్చిదిద్దవచ్చుని వారు పిలుపునిచ్చారు. తదనంతరం అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవయిత్రులు స్వయంప్రభ,నాగజ్యోతి,కవి కెసి మల్లికార్జున,ఎస్‌టియు కౌన్సిలర్ జి వీరచంద్ర యాదవ్,పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు,నాగేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులను తనిఖీ చేసి వెల్దుర్తి ఎస్సై సునీల్‌కుమార్

వెల్దుర్తి,జులై3,ప్రభాతవార్త :



వెల్దుర్తి నుంచి కర్నూలు,డోన్‌లో గల కార్పొరేట్ పాఠశాలకు విద్యార్థులు తీసుకెళ్తున్న ప్రైవేట్ బస్సులను బుధవారం వెల్దుర్తి ఎస్సై సునీల్‌కుమార్ తనిఖీ చేశారు.వాహన రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బస్సు డ్రైవర్‌లు బస్సును వేగంగా,మద్యం త్రాగి నడుపరాదని సూచించారు.తగు సూచనలు,సలహాలు చేశారు.బస్సు డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫారం వేసుకోవాలన్నారు.బస్సు డోర్‌ను మూసుకొని విద్యార్థులను తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మోహన్‌గౌడ్,వెంకటేశ్వర్లు,షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కులధృవీకరణ పత్రాల జారీలో నిర్లక్ష్యం తగదు



కర్నూలు మున్సిపల్, జూలై 3, ప్రభాతవార్తః సుమోటో కుల ధృవీకరణ పత్రాల జారీలో నిర్లక్ష్యం వహించడం తగదని నగరపాలక సంస్థ కమిషనరు ఏ భార్గవ్ తేజ అన్నారు. బుధవారం నగర పాలక కౌన్సిల్ హాల్‌లో విఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అర్బన్ ఎమ్మార్వో మోహన్‌కుమార్ హాజరయ్యారు. సుమోటోగా మొత్తం 32,320 కుల ధృవీకరణ పత్రాలు జారీచేయాల్సి ఉండగా ఇప్పటికే 8,027 పత్రాలకు మాత్రమే పరిశీలన చేయడంపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే మిగిలిన 24,293 వేల మంది ఇళ్ళకు వెళ్లి అర్హులను గుర్తించి కుల పత్రాల జారీకి ఎమ్మార్వోలకు సిఫారసుచేయాలని పేర్కొన్నారు. ప్రణాళిక రూపొందించుకొని రోజువారి టార్గెట్‌తో ఈనెల 13 లోపు తప్పనిసరిగా కుల ధృవీకరణ పత్రాల ారీ ప్రక్రియపూర్తి చేయాలన్నారు.

## జాతీయస్థాయి నాసాలో ప్రతిభ చూపిన శ్రీచైతన్య విద్యార్థులు

కర్నూలు విద్య, జూలై 3, ప్రభాతవార్తః కర్నూలు నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో చదువుతున్న 32 మంది విద్యార్థులు నాసా ప్రవేశానికిఎంపికయ్యారు. అందులో 8 మంది విద్యార్థులు "నాసా" అంతర్జాతీయ స్థాయిలో తృతీయ బహుమతిని కైవసంచేసుకున్నారు. జాతీయ నాసా స్థాయిలో తృతీయస్థానంలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులనుద్దేశించి శ్రీచైతన్య పాఠశాలల ఏజిఎం సురేష్ విద్యార్థులకు నాసా వారు పంపిణి షీల్డ్‌లను మెడల్స్‌ను, సర్టిఫికెట్లను అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈసదర ్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అంతరీక్ష పరిశోధన రంగంలో విజ్ఞాన అబివృద్ధ సాధించడానికి ఇటువంటి నాసా కార్యక్రమాలు ఎంతగానో తోడ్పతాయని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బంగారు బాబు, సిల్వర్‌జూబ్లి డిగ్రీ కళాశాల కెమిస్ట్రి లెక్షరర్, డా.సూర్యనారాయణ, పాఠశాల ఆర్ ఐ రామాంజనేయులు, ప్రిన్సిపాల్ సుహాషిని, కో–ఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు డీన్ మహమ్మద్ వుశేన్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు పత్రాలకు దరఖాస్తు చేసుకోండి



బేతంచెర్ల, జూలై 3, ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్‌లో కౌలుకు సాగు చేస్తున్న రైతులు కౌలు ధృవప్రతాలను పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.కిరణ్ కుమార్ బుధవారం కోరారు. కౌలు పత్రాల దరఖాస్తులను సంబంధిత అగ్రికల్చర్ అసిస్టెంట్‌కుకాని, వీఆర్వోకిగాని అందజేసి కౌలుపత్రాలను పొందాలని ఆయన సూచించారు. కౌలు పత్రాలు పొందిన రైతులకు పంట బీమా, పంట నష్టపరిహారం, పండించిన పంటకు మద్దతు ధర, ప్రభుత్వం అందించే అన్ని పథకాలు వర్తిస్తాయని వీటిని ఖచ్చితంగా ప్రతి రైతు పొందాలని ఆయన కోరారు. ఇందులో భాగంగా ఆర్ఎస్ రంగాపురంలో కౌలు రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఏఈవో బెన్ని రాజు, వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శాశ్వత తాగునీటికి పరిష్కారానికి కృషి

నందవరం, జూలై 3, ప్రభాతవార్త ః గ్రామంలో



శాశ్వత తాగునీటి పరిష్కారానికి ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి కృషిచేస్తున్నారని నందవరం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే అదేశాల మేరకు స్థానిక తిమ్మారెడ్డి కుంటను, గురురాఘవేంద్ర ప్రాజెక్టును గ్రామీణ విస్తరణాధికారి ఈశ్వరయ్యస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటరాముడుల సమక్షంలో ఆయన పరిశీలించారు. తాగునీటి పరిష్కారానికి కావాల్సిన ఏర్పాట్లు ప్రభుత్వం ద్వారా సమకూరుస్తామని గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికి తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టెవిధంగా బాధ్యత తీసుకుంటామన్నారు. తాగునీటి సౌకర్యాలు కల్పించుటకు త్వరత్వరగా పనులు చేపట్టాలని అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో అధికారులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు



పాములపాడు, జూలై 3, ప్రభాతవార్తః మండలంలోని మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల నారాయణ, ఉప సర్పంచ్ ఆంజనేయులు, ఏడు మంది వార్డు సభ్యులు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. బుధవారం నందికొట్కూరులో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అద్వర్యంలో టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా మరో 50 కుటుంబాలు కూడ టిడిపిలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మిట్టకందాల టిడిపి నాయకులు కుమారస్వామి, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, రమేష్, రంగస్వామి, శంకర్‌లు ఉన్నారు.

## నేడు విద్యాసంస్థల బంద్

ఆలూరు,జూలై 3,ప్రభాతవార్త : అఖీల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) ఆద్వర్యంలో గురువారం తలపెట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని నాయకులు తనుష్,భరత్,షాకీర్, ధనుంజయలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ నీట్ పరీక్షను కేంద్రప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని లీకులకు కారణమైన ఎన్‌డిఏ సంస్థను రద్దు చేయాలన్నారు. నీట్ పరీక్ష రద్దు చేయాలని కేంద్రప్రభుత్వానికి ఏపి ప్రభుత్వం లేఖ రాయాలన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించి టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఇంటర్ విద్యార్థులకు మద్యాహ్న భోజన పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ ్ల తో తలపెట్టే బంద్‌కు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

## అప్పులబాధతో ఆగిన అన్నదాత గుండె



వెల్దుర్తి,జులై3,ప్రభాతవార్త : అప్పులబాధతో అన్నదాత గుండె ఆగిపోయిన సంఘటన మండలంలోని గుంటుపల్లిలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.మృతుని భార్య వంకలక్ష్మీదేవి పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతు వంక రాంమోహన్ తనకున్న 4 ఎకరాల పొలంతో పాటు సూదేపల్లికి చెందిన వాసురెడ్డి జనార్థన్‌రెడ్డి వాళ్ల 16 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగుచేశాడు.అయితే గత 3 సంవత్సరాల నుంచి పంటలు పండక గిట్టుబాటు ధరలు రాక పంటకు తీసుకొచ్చిన అప్పులు సుమారు రూ.24లక్షలకు చేరుకున్నాయి.ఇదే విషయాన్ని తన భర్త తనతో చెప్పేవాడని ఈ అప్పులు ఎలా తీర్చాలో అంటూ దిగాలుగా ఉంటూ ఆహారం సైతం సకాలంలో సరిగా తినేవాడు కాదన్నారు.అందరు కలిసి భోజనం చేశాక పడుకున్నామన్నారు.పడుకున్న తన భర్త లేచి కడుపులో మంట ఉందని,నాకు ఆరోగ్యం సరిగా లేదని చెప్పాడన్నారు.తాను త్రాగునీరు ఇవ్వగా త్రాగాడన్నారు.అనంతరం హా అంటూ ఒక్కసారిగా తమ ఇంట్లో కుప్పకూలాడు.తాను తన ఇంటి సమీపంలోని తమ బంధువులను పిలిచి చూశామని స్పృహా కొల్పోయాడు.వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా ఆ వాహనం తమ ఇంటి వద్దకు చేరిందన్నారు.ఆ అంబులెన్స్‌లో రైతు వంకరాంమోహన్‌ను ఎక్కించుకొని వెల్దుర్తిలోని సిహెచ్‌సికి తీసుకెళ్లామన్నారు.అక్కడ వైద్యులు పరీక్షించి అతను చనిపోయాడని తెలిపారు.విషయం తెలుసుకున్న రైతుసంఘం మండల నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి వెల్దుర్తికి చేరుకొని బాధిత కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. తన భర్త మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదని మృతురాలి భార్య వంకలక్ష్మీదేవి బుధవారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై ఎస్సై సునీల్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## శ్రీశ్రీశ్రీ పూదోట గురులింగ అవధూత స్వామి ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్న బీసీ ఇందిరారెడ్డి



బనగానపల్లెరూరల్, జూలై 3, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని గొల్లపేటలో గల శ్రీశ్రీశ్రీ పూదోట గురులింగ అవధూతస్వామి ఆరాధన మహోత్సవాలు పురస్కరించుకుని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే మఠం అనువంశిక ప్రధాన అర్చకులు శివప్రసాద్ ఆచారి, శరత్ కుమార్‌లు ఆమెకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారికి శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి మహా నైవేద్యం, మహా మంగళహారతిని స్వామివారికి సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం బీసీ ఇందిరారెడ్డికి శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# ప్రైవేట్ కార్పొరేట్ ఫీజులను నియంత్రించాలి



**కర్నూలు విద్య, జూలై 3, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల నందు విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కొన్ని కళాశాలలు అయితే బ్రాంచులుగా ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారు. అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు శరత్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియేట్ బోర్డు కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈసందర ్భంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ వారు ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్దంగా నీట్, ఐఐటి, జేఈఈ, ఎంసెట్ పేరుతో విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కొని ్నటికి అయితే ఒకళాశాల అనుమతి తీసుకొని మరోకటి నడుపుతున్నారు. అలాగే కొన్ని కళాశాలలు షాపింగ్ కాంప్లెక్స్‌లో నడుపుతున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసుతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీగా ఉన్న లెక్షరర్ పోస్టులు భర్తీ చేయలేదు. ప్రభుత్వ కళాశాలల్లో పేద విద్యార్థులు ఉంటారు. వారికి కూడ నీట్, ఐఐటి, జేఈఈ, ఎంసెట్ వాటిని చదవాల్సి ఉంటుంది అలాంటి వారికికూడ అదనపు తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేవారు. అనంతరం డివిఈఓ పరమేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజు, అఖీల్, విజయ శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి




**కౌతాళంరూరల్, జూలై03, ప్రభాతవార్త;** నేడు (గురువారం) చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కె.మంజునాథ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి గురు బసవరాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రమైన కౌతాళంలోని జూనియర్ కళాశాలలో వారు మాట్లాడుతూ నీట్ కోసం విద్యార్థులు యేళ్ల తరబడి చదువతారని, నీట్ ఎంట్రాన్స్ పరీక్ష పేద విద్యార్థుల కోసం కాదని, ఉన్నత వర్గాలవారి కోసమే అనేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఎన్‌టీఏ నిర్వహించిన నీట్, నెట్ పరీక్షలు పేపర్ లీకేజీల కారణంగా విద్యార్థులు అయోమయానికి గురయ్యారన్నారు. ఇలా అయితే పేద విద్యార్థులు నీట్‌పై నమ్మకాన్ని కోల్పోతారన్నారు. ఇటీవల నీట్, నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. నీట్, నెట్ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించేలా చూడాలన్నారు. జూలై 4వ తేదీన మండలవ్యాప్తగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలను బంద్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ బంద్‌లో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు మహేష్, నాయకులు సాయివర్మ, కుమార్, గంగారాం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో రవీంద్రభారతి విద్యార్థుల ప్రతిభ




**గడివేముల, జూలై03, ప్రభాతవార్త;** జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారంనాడు నంద్యాలలోని గెలివి స్కూల్ ఆవరణలో జరిగిన జిల్లాస్థాయి జంప్ రోప్ సబ్ జూనియర్స్ విభాగంలో గడివేములలోని శ్రీ రవీంద్రభారతి స్కూల్ క్రీడాకారులు సత్తా చాటారు. ఈనెల 26, 27వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం వంశీ, యాజమాన్యం సుబ్బరాయుడు, రాఘవేంద్ర తెలిపారు. గెలివి స్కూల్ కర్పాండెర్ గెలివి వశిష్ట ప్రిన్సిపాల్ నోబెల్ మాథ్యూ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, ఏపీ ఎస్ఏపీఏ ప్రెసిడెంట్ ఏపీరెడ్డి, రాష్ట్ర జంప్ రోప్ అధ్యక్షులు సుబ్బయ్య, విశిష్ట అతిథిగా నంద్యాల జిల్లా ప్రయివేట్ పీఈటీ అసోసియేషన్ సెక్రటరీ సిద్ధార్థ్ రాజ్, వీరేష , నళిని, బాషా, జిల్లా నుంచి వచ్చిన వివిధ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బిలకలగూడూరు వీఆర్‌ఏ మృతి

– ఆర్థిక సాయం అందజేసిన రెవెన్యూ సిబ్బంది



**గడివేముల, జూలై03, ప్రభాతవార్త;** మండలంలోని బిలకలగూడూరు గ్రామానికి చెందిన వీఆర్‌ఏ ఎం. ప్రభాకర్ బుధవారం తెల్లవారుజా మున 4 గంటల సమయంలో మరణించారు. విషయం తెలుసుకున్న గడివేముల తహసీల్దార్ జమనుల్లాఖాన్, రెవెన్యూ సిబ్బంది బిలకలగూడూరు గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రెవెన్యూశాఖ తరపున రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. వీఆఏర్ మృతి బాధాకరమని వాపోయారు. వీఆర్‌ఏ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# ముగ్గురిపై కిడ్నాప్ కేసు నమోదు

**ఆదోనిటౌన్, జూలై03, ప్రభాతవార్త;** వివాహిత మహిళను కిడ్నాప్ చేశారని భర్త హనుమయ్య ఫిర్యాదు మేరకు చిరంజీవి, ఆయన బాబాయిలు రామంజి, దేవాలపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ నరసింహరాజు బుధవారం విలేకరులకు తెలిపారు. గత 20 రోజుల క్రితం భర్త హనుమయ్య తన భార్య మిస్సింగ్ అయ్యిందని ఫిర్యాదు చేశాడన్నారు. దీంతో గత రెండు రోజులక్రితం పోలీసులు కిడ్నాప్ చేసిన చిరంజీవి, కిడ్నాప్‌కు గురైన వివాహిత మహిళకు పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించడం జరిగిందన్నారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇన్‌చార్జి డిప్యూటీ కలెక్టర్‌కు బాధితుడు హనుమయ్య ఫిర్యాదు చేశాడన్నారు. ఇన్‌చార్జి డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అయితే తమ విచారణలో ఆ మహిళకు అక్రమ సంబంధాలు ఉన్నాయని, చిరంజీవి ఎత్తుకెళితే వారి బాబాయిలు రామంజి, దేవాలపై అనవసరంగా కేసులు పెట్టారని విచారణలో తేలిందన్నారు. ఈ కేసును ఫాల్స్ చేసినట్లు సీఐ విలేకరులకు తెలిపారు.

# సాహిత్యం జీవితాన్ని ఉన్నతీకరిస్తుంది....




**ఆదోనిలీగల్, జూలై03, ప్రభాతవార్త;** సాహిత్యం జీవితాన్ని ఉన్నతీకరిస్తుందని అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అన్నారు. స్థానిక అక్షరశ్రీ కళాశాలలో యువత సాహిత్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సభకు కె.ప్రహ్లాద అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వల్లూరు శివప్రసాద్ యువత, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల్లో, యువకుల్లో శాస్త్రీయ దృక్పథం నేడు కొరవడుతుందన్నారు. సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా వారిలో ఈ యొక్క శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవచ్చన్నారు. అభ్యుదయ రచయితల సంఘం విద్యార్థి యువకులను చైతన్యం కలిగించడానికి ఇలాంటి సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నేడు మత విద్వేషాల పట్ల గానీ రాజకీయ అవినీతిని గానీ యువత విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరాన్ని సాహిత్యం నొక్కి చెబుతుందన్నారు. అందుకే పుస్తకాల పఠనం సాహిత్య అధ్యయనం ప్రతిఒక్కరూ అలవర్చుకోవడం ద్వారా ఉన్నతమైన సమాజాన్ని తీర్చిదిద్దవచ్చన్నారు. అనంతరం అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవయిత్రులు స్వయంప్రభ, నాగజ్యోతి, కవికేసి మల్లికార్జున, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ జి.వీరచంద్రయాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు, నాగేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్యాంకుమార్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**తుగ్గలి, జూలై 3, ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో టిడిపి కార్యాలయం నందు పత్తికొండ శాసనసభ్యుడు కెఈ శ్యాంకుమార్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు మాదిగ, జిల్లా అధ్యక్షుడు పులికొండ మాదిగలు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలు కప్పి పుష్పగుచ్చాన్ని అందచేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యేగా కెఈ శ్యాంకుమార్ గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీతో మాదిగలది విడదీయరాని అనుబంధమని అన్నారు. వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఎక్కడ చూసినా కక్ష్యసాధింపులు దాడులు అధికమయ్యాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దళితుల ప్రభుత్వం పథకాలను రద్దు చేసి అన్యాయం చేసిందన్నారు. రద్దు పరచిన పథకాలను తిరిగి ప్రారంభించాలని పత్తికొండ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ముత్యాల ఈశ్వర్ మాదిగ, నరసింహులు మాదిగ పాల్గొన్నారు.

# కుల ధృవీకరణ పత్రాలు విచారణ చేయాలి

:–తహశిల్దార్ శ్రీధర్‌మూర్తి ఆదేశం



**మంత్రాలయం, జూలై 3, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని ఆయా గ్రామాల్లో మంజూరు చేసిన కుల ధృవీకరణ పత్రాలను ఆయా గ్రామాల విఆర్‌లో తప్పనిసరిగా విచారణ చేయాలని తహశిల్దార్ శ్రీధర్‌మూర్తి ఆదేశించారు. బుధవారం స్థానిక రెవిన్యూ కారాలయంలో విఆర్‌ఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు గాను 8553 కులధృవీకరణ పత్రాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని కులధృవీకరణ పత్రాలను విఆర్‌ఓలు ఇంటింటికి వెళ్ళి విచారణ చేయాలన్నారు. ఈ ప్రక్రియ 10 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మ్యుటేషన్ ్స, అడంగల్ సవరణలు, పట్టా సబ్ డివిజన్‌లు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని ప్రజలకు సకాలంలో అందజేయాలన్నారు. ఉదయం ఏడు గంటలకే బియ్యం పంపిణీ ప్రారంభించాలన్నారు. ప్రతిరోజు 200 కార్డులకు బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి రాఘవేంద్ర, సీనియర్ అసిస్టెంట్ రామయ్య, ఆర్ఐ ఆదాము విఆర్‌ఓలు భీమన్నగౌడు, ఆనందు, భీమన్న, ప్రభాకర్, నాగేష్, నతానియేలు, పుష్పలత, శ్వేత పాల్గొన్నారు.

# జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిక్కం జానయ్యకు ఎస్‌సి కార్పొరేషన్ పదవి ఇవ్వాలి..

:– ఆలూరు తాలుక అధ్యక్షులు పి రాజు



**ఆలూరు, జూన్ 3, ప్రభాతవార్త :** దళితుల సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిక్కం జానయ్యకు ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని ఆలూరు తాలుక అధ్యక్షులు పి రాజు కోరారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆదోని డివిజన్ మంత్రాలయం మండలానికి చెందిన చిక్కం జానయ్య సేవలను గుర్తించాలన్నారు. ఉద్యమాలతో పాటు హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అనే స్వచ్ఛంధ సంస్థను స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన సేవలను గుర్తించి ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించి మాదిగ సామాజిక వర్గానికి గుర్తింపు ఇవ్వాలని కోరారు.

# ప్రముఖ చిత్రకారుడుకి సన్మానం



**నందికొట్కూరు, జూలై 3, ప్రభాతవార్త:** నందికొట్కూరు పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, సినీ నటుడు డా.దేశెట్టి శ్రీనువాసులును బుధవారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ పంక్షన్‌హాలులో మన కళాక్షేత్రంలో నంది పురష్కారం బహుకరించి ఘనంగా సత్కారించారు. అర్ట్స్ మరియు సోషెల్ వర్కర్‌గా నూతనంగా సినిమా రంగంలో దాదాపు 15 చిత్రాలలో నటిస్తున్న శ్రీనువాసులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన ఫిలిం చాంబర్ అధ్యక్షులు రాజేందర్, నిర్వాహకులు ఫైజున్నిసా, సభ్యులు మరియు సినీ హీరోలు నటులు కార్తీకేయ, రవిశంకర్ రథోడ్, గాలి పటం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పర శివన్నపై చర్యలు తీసుకోవాలి

:– తమకు భూమి అమ్మి తమపైనే దౌర్జన్యం చేస్తున్నారు.

:– న్యాయం చేయాలని కోరిన శివన్న సోదరులు



**పెద్దకడుబూరు, జూలై 3, ప్రభాతవార్త :** తండ్రి ఆస్తిలో వచ్చిన భూమిని తమకు అమ్మి తీర 18సం॥ల తర్వాత ఆ భూమి తనదేనని తమపై దౌర్జన్యం చేస్తున్న తమ సోదరుడు ఉప్పర శివన్న అతని కుమారుడు ఉప్పర ఈరన్నపై చర్యలు తీసుకోవాలని శివన్న సోదరులు ఉప్పర రామలింగప్ప, చిన్న ఈరన్న వారి కుమారులు భాస్కర్, లక్ష్మీకాంత్, శివకుమార్‌లు సంబంధిత అధికారులను కోరారు. బుధవారం వారు పెద్దకడుబూరులో విలేకర్లతో మాట్లాడుతూ మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన తాము తమ తండ్రి కీర్తిశేషులు ఉప్పర పెద్ద ఉరుకుందప్ప తమ కొడుకులైన రామలింగప్ప, శివన్న, చిన్న ఈరన్నలకు ఆస్తి సమానంగా పంచడం జరిగిందని అయితే శివన్న తనకు వచ్చిన ఆస్తిలో కొంతభాగం రామలింగప్పకు తమ తండ్రి ఉండగానే అమ్మడం జరిగిందని 18సం॥ల తర్వాత ఆ భూమి మీకు అమ్మలేదని ఆ భుమి తనకే చెందుతుందని శివన్న తన కుమారుడు ఈరన్నలు దౌర్జన్యం చేస్తూ తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులు పెడుతున్నారని వారు వాపోయారు. పంచాయతీకి పిలిచినా రాకుండ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మరోసారి భూ రికార్డులను పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సేవే పరమావధిగా లయన్స్‌క్లబ్ ధ్యేయం

–లయన్స్‌క్లబ్ అధ్యక్ష ప్రధానకార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం



**నంద్యాల విద్య, జూలై 3, ప్రభాతవార్త:** పేదలకు సేవ చేయాలన్న సంకల్పంతో సేవే పరిమావధిగా గత 54 సంవత ్సరాలుగా లయన్స్‌క్లబ్ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తు వస్తుందని నూతన కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ ఎని ్నకసందర్భంగా ఎన్నికల కమిటీ సభ్యులు డా.సహదేవుడు, డా.రవికృష్ణ, డా.గోపాల్‌లు పేర్కొన్నారు. 2024-25 సంవత ్సరానికి లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షులుగా నిజాముద్దీన్, కార్యదర్శిగా సిరిగిరి రమేష్, కోశాధికారిగా మామిళ్ళ నాగరాజులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులు కూర ప్రసాద్, పోసిన సుబ ్బరావు, సోమేసుల నాగరాజు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంయుక ్త కార్యదర్శిగా ఆర్వేటి రాఘవేం ద్ర, ఇమ్మడి వెంకటరామకృష్ణుడుతో పాటు సీనియర్ సభ్యులను బోర్డు అఫ్ డైరెక్టర్లుగా కమిటీచైర్మన్లుగా ఎన్నుకున్నారు. రానున్న సంవత ్సర కాలంలో లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు దివ్యాంగులకు, వృద్ధులకు సహాయ కార్య క్రమాలు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక, క్రీడా విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తారని డా.రవికృష్ణ పేర్కొన్నారు. కార్య క్రమంలో సుధాకర్‌రెడ్డి, సోమేసుల నాగరాజు, మామిళ్ళ నాగరాజు, శ్రీకాంత్, రవిప్రకాష్, ఎంపివి రమణయ్య, మహేశ్వర్‌రెడ్డి, కశెట్టి చంద్రశేఖర్, కశెట్టి వేణుమాదవ్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును కలిసిన ఏపిఎన్‌జిఓ సంఘం నాయకులు



**పత్తికొండ, జూలై 3, ప్రభాతవార్త :** పత్తికొండ తాలుక ఏపిఎన్‌జిఓ సంఘం నాయకులు ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఉదో ్యగ, ఉపాధ్యాయులకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని అలాగే అందరు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేటట్లు వాళ్ల సర్వీసెస్ ఉపయోగించాలని ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎన్‌జీఓ సంఘం ప్రెసిడెంట్ సాయిబాబా, వైస్ ప్రెసిడెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్ రవికుమార్, సెక్రటరీ వెంకటరమణ, ట్రెజరర్ వీరేష్, సంఘ సభ్యులు రమేష్, రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, రామ్‌దాసు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రమేష్, విజయ్‌కుమార్, హనుమంతరెడ్డి, విఆర్‌ఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు అధికారులు దృష్టి సారించాలి



**దేవనకొండ, జూలై 3, ప్రభాతవార్త :** ఆలూరు జనసేన పార్టీ ఇంచార్ ్జ వెంకప్ప ఆదేశాల మేరకు దేవనకొండలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు అధికారుల దృష్టి సారించాలని జనసేన పార్టీ ఆద్వర్యంలో పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందచేశారు. తాగునీటి సమస్య ఉందని గ్రామ పంచాయతీ పరిధిలో డంపింగ్ యార్డ్ ఉన్నా కూడా దానిని ఉపయోగించకుండ గ్రామం మధ్యలో వెయ్యడం వలన చాలా సమస్యలు వస్తూ అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. బస్టాండ్ ఆవరణలో సరైన సౌకర్యాలు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురువుతున్నా పట్టించుకోవడం లేదని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కటికె ఉచ్చరప్ప, మాజీ ఆర్మీ రామాంజనేయులు, జగదీష్, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సుబ్రమణ్యం, రామలక్ష్మణ్, వీరేష్, నాగరాజు, వీరమహిళలు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి




**ఆస్పరి, జూలై 3, ప్రభాతవార్త :** నేడు (గురువారం) విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సులు చదవాలనుకునే 24లక్షల మంది విద్యార్థులు మే 5న ప్రవేశ పరీక్ష రాశారు. ఎన్‌టిఏ నీట్ యూజీ-2024 పరీక్ష నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారన్నారు. మార్కుల్లో అవకతవకలు విడుదల చేసిన ఫలితాల్లో 67మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంక్ రావడం వారిలో ఎనిమిది మందిది ఒకే కేంద్రం కావడం గమనార్హమన్నారు. నీట్-24 ఫలితాలు రావడం చాలా విచిత్రంగా ఉందన్నారు. జూన్ 14న పరీక్ష ఫలితాలు విడుదల చేయాలి కానీ హఠాత్తుగా లోక్‌సభ ఫలితాలు వెలువడిన రోజు జూన్ 4న విడుదల చేయడం ఏమిటని ప్రశ్నించారు. యావత్ దేశం మొత్తం మీడియా దృష్టి అంత లోక్‌సభ ఎన్నికల్లో ఉంటే ఎన్‌టిఏ నిర్వహించిన నీట్ ఫలితాలు అక్రమాలు కప్పి పెట్టే ఉద్దేశ్యంతో ఇలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష విషయంలో లీకేజీ, ప్యాకేజీలను అరికట్టి పకడ్బందీగా నిర్వహించిందని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విచారణ జరిపి మరోసారి నీట్ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాయక్, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్‌గా కె పుష్పకుమార్



**ఆదోని రూరల్, జూలై 3, ప్రభాతవార్త :** కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ కర్నూలు నూతన డైరెక్టర్‌గా కె పుష్పకుమార్ బుధవారం భాద్యతలు చేపట్టారు. గతంలో కర్నూలులోని ఎస్‌ఆర్ పేట బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసి బదిలీలో భాగంగా సంస్థ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. సంస్థ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

# జాతీయ రహదారి పనుల అడ్డగింత



**పాములపాడు, జూలై 3, ప్రభాతవార్త:** మండలంలోని కృష్ణారావు పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులను గ్రామస్థులు బుధవారం అడ్డుకున్నారు. ఈసందర్భంగా తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ మాట్లాడుతూ భారీ వాహనాలు రహదారిపై వెళ్లడంతో ప్రధాన పైపులైన్ దెబ్బతిందని దీంతో నీరు లీకేజి అవుతుందని పేర్కొన్నారు. హైవే నిర్మాణ పనులు చేపడుతున్న సిబ్బందికి ఎంత చెప్పినా పట్టించుకోకపోవడంతో పనులను అడ్డుకున్నట్లు తెలిపారు. పైపు లైన్ మరమ్మత్తు పనులు చేపట్టాలని సూచించినా దురుసుగా మాట్లాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ విద్యాసాగర్ అక్కడికి చేరుకొని హైవే పనులు చేపడుతున్న కంపెనీవారితో మాట్లాడేందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం గమనార ్హం. పైపులైన్ పనులు చేపట్టేవరకు హైవే పనులు చేపట్టకుండా ఉండాలని సర్పంచ్ తెలిపారు.

# మాయసభ పోటీలు నిర్వహణ

**కొలిమిగుండ్ల, జూలై 3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని శ్రీసాయిబాబా ఆలయంలో జూలై 21న గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాయసభ దుర్యోదన ఏకాపాత్రాబినయం పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీషిర్డిసాయి సేవా ట్రస్ట్ ఛైర్మన్ డా.విడి రాజగోపాల్ తెలిపారు. పౌరాణిక నాటిక కళాకారులను ప్రొత్సహించే నిమిత్తం మాయసభ దుర్వోదన పాత్రదారుల ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలకు సమయం 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. 15 నిమిషాల్లో దుర్వోదనుని వేషంలో ప్రదర్శించాలని చెప్పారు. ఉత్తమ ప్రదర్శన చేసిన ముగ్గురికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేస్తామన్నారు. ముందుగా రెండు నిమిషాలు దుర్యోదనను పాత్ర సెల్‌లో వాయిస్ రికార్డ్ చేసి 8008527678 వాయిస్ రికార్డు పంపాలన్నారు. వాయిస్ రికార్డు అధారంగా 10 కళాకారులకు ప్రదర్శనకుఅవకాశం కల్పిస్తామని అందులో గెలుపొందిన ముగ్గురికి బహుమతులు అందజేస్తామని దీన్ని కళాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దుర్యోదనను పాత్రదారులు సొంత డ్రస్‌ఉన్నవారు తెచ్చుకోవాలని లేనియేడల మేం ఏర్పాటు చేస్తామన్నారు. పేరు, ఊరు, సెల్‌నం.వాయిస్ రికార్డు చేసి పంపాలని శ్రీషిర్డిసాయి ట్రస్ట్‌ఛైర్మన్ తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5వేలు, రెండవ బహుమతి రూ.3 వేలు మూడవ బహుమతి రూ.2 వేలు ఉంటాయన్నారు. మిగిలిన ఏడు మందికి కన్సోలేషన్ బహుమతులు ఎఎల్ కృష్ణారెడ్డి ఆర్థిక సౌజన్యంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. 9949221896 వివరాలకు సంప్రదించాలన్నారు.

# వైసిపి కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు..

**ఆస్పరి,జూలై 3,ప్రభాతవార్త :** వైసిపి కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే బూసినేని విరుపాక్షి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరి సమీపంలో ఉన్న రామతీర్థం క్షేత్రంలో వైసిపి నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేగా గెలిచి మొట్టమొదటిసారిగా ఆస్పరి మండలానికి రావడంతో వైసిపి నాయకులు పూలమాలతో బాణసంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ వైసిపి పార్టీకి ప్రతిపక్షం కొత్త కాదని 6నెలల సమయంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఈ పథకాలను అమలు చేస్తారో లేదో చూద్దామన్నారు. వైసిపి కార్యకర్తలు కూడా సమన్వయం పాటించాలన్నారు. తాను ఆలూరు నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. నాకోసం ఆలూరు నియోజకవర్గ ప్రజలు 4నెలలుగా అలుపెరుగని పోరాటం చేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి వైసిపి నాయకుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త అధైర్య పడకుండ ఉండి ఐదేళ్ల పాటు పోరాటంతోనో..ధైర్యంతోనో.. సాధించుకుందామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు కావస్తున్నా గ్రామాల్లో అరాచకాలు సృష్టిస్తుందన్నారు. ప్రజాస్వామ్యం లో గెలిచిన వారు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు గెలిచిన సర్పంచ్లు,ఎంపిటిసిలు అధికారులు ప్రోటోకాల్ పాటించి వారికి గౌరవం ఇవ్వాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపాలంటే అందరి సహాయ,సహకారాలు తమకు అవసరమని ఐదేళ్లు సమర్థవంతంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తానన్నారు. 2029లో మళ్లీ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అప్పటిదాక ఓపిక,సహనంతో పార్టీలో ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించాలని అధికారులు కూడా ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారం నిబంధనలు పాటించాలని తెలిపారు. ఆలూరు నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించి ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి దొరబాబు,జెసిఎస్



మండల కన్వీనర్ బసవరాజు,వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు హరికృష్ణ,సీనియర్ జర్నలిస్టు వెంకన్న,శివానంద,మనోహర్రెడ్డి,ఎంపిటిసి రాధాకృష్ణ, దత్తాత్రేయరెడ్డి,సర్పంచ్లు తోయాజక్షప్ప,వెంకటేష్,మాజీ సొసైటీ సిఈఓ అశోక్,నాయకులు మహానంది,మసాల ప్రకాష్,లక్ష్మీనారాయణ, రాజన్నగౌడ్,తెవుల ప్రకాష్యాదవ్,సుంకన్న,రాజన్న,చంద్రశేఖర్, రాజశేఖర్ నాయుడు,బిటెక్ వీరభద్ర,రంగన్న, లక్ష్మన్న,శివ, మునిస్వామి,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలోని అవినీతిపై.. ఓ లుక్కేయండి సారు...



**నంద్యాల విద్య, జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో అవినీతి అధికారులున్నారని ఇటీవల జరిగిన బదిలీల్లో ఒక్కొక్క ఉపాధ్యాయుని నుండి లక్షల రూపాయలు వసూలు చేశారని విద్యాశాఖ ఉన్నతాధికారులు తనకు తీవ్రమైన అన్యాయం చేశారని వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు చేసి నాకు న్యాయం చేయాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తేనే సాయిబాబా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్నుకలిసి వినతిపత్రం అందజేశారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అధికారుల వల్ల తనకు సర్వీసు బ్రేక్ అవడమే కాకుండా ఆర్థికంగా నష్టపోయానని చేయని నేరానికి బాధ్యున్ని చేసి కక్షసాధింపు దోరణితో నన్ను, నా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశారని వివరించారు, జేడి సర్వీసులోకి వచ్చిన ఓ ఉన్నతాధికారి అనేక అవినీతి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఆరోపించారు. 2007 నుంచి 2020 సంవత్సరం వరకు 37 ఆర్జీలు ఇతనికి వ్యతిరేకంగా ఉన్నప్పటికి అప్పటి ఉన్నతాధికారి సహాయంతో పదోన్నతి తీసుకున్నారని ఆరోపించారు. ఆ ఉన్నతాధికారి లైగింక వేధింపులు,ఏసిబి కేసులో ఉన్నట్లు ఆరోపిస్తు ఆ అధికారి సంబంధించిన ఫైల్ 2173 పేజీల అధారాలతో మంత్రి నారా లోకేష్కు అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందు జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో ఒక్కొక్కరి నుండి లక్షల రూపాయలు వసూలు చేశారని అందులో ఆ ఉన్నతాధికారి పాత్ర ఉన్నట్లు కొంతమంది ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నట్లు ఆయన మంత్రికి ఫిర్యాదు చేశారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తు విద్యాశాఖలో అవినీతి చీడపురుగులను ఏరివేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## భారీగా తెలుగుదేశం పార్టీలో చేరికలు



**నందికొట్కూరు, జూలై 3,ప్రభాతవార్త :** నియోజకవర్గం వివిధ మండలాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం పట్టణంలోని బైరెడ్డి స్వగృహంలో జూపాపాడుబంగ్లా మండలం మిట్టకందాల,పోతులపాడు, పాములపాడు, పగిడ్యాల మండలం లక్ష్మాపురం, ప్రాతకోట, నెహ్రూనగర్ వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి పార్టీలో చేరగా బైరెడ్డి అందరికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అందరు కలిసి కట్టుగా పార్టీ కోసం పనిచేస్తు గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని పాతకొత్త అనే బేదబావాలు లేకుండా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఇడి సైన్ బోర్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు.జూలై03ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ నందు ది లవ్ ఎమ్మిగనూరు ఎల్ఇడి సైన్ బోర్డును బుదువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. మునిసిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాని ఏర్పటుచేశారు. ముఖ్యతిధిగా శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి పాల్గొన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు రెండిళ్లలో చోరి..

:-రూ.70వేలు నగదు, తులం బంగారం, వెండి ఆభరణాలు అపహరణ..

:-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాదితులు..



**కోసిగి, జూలై 3, ప్రభాతవార్త :** కోసిగిలో పట్టపగలే దొంగతనాలు జరుగుతున్నాయి..దొంగలు దర్జాగా వస్తూ తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి మరీ చోరీలకు పాల్పడుతున్నారు.. ఇందులో భాగంగానే బుధవారం కోసిగిలోని సాయిబాబా కాలనీ, ఉరుకుంద రోడ్లో ఉంటున్న ఇండ్ల మధ్యలోఉన్న రెండిళ్లలో పట్టపగలు దొంగతనం జరిగింది.. కోసిగికి చెందిన అరికెర నరసప్ప ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లారు..అలాగే పక్కనే ఉన్న దళవాయి గోవిందు అనే వ్యక్తి కుటుంబం కూడా పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లారు.. దీనిని గమనించినదుండగులు అదును చూసుకుని ఇంట్లోకి చొరబడ్డారు..చాకచక్యంగా ఇంట్లోకి వెళ్లి ఇంట్లోని బీరువాను తీసి అందులోని వస్తువులను చెల్లాచెదురు చేసి బీరువా లోపల వ్యవసాయం కోసం దాచుకొని ఉన్న రూ. 50వేల నగదును, అలాగే తులం బంగారు ఆభరణాన్నిఅపహరించారు.. అంతేమాత్రమే కాకుండా పక్కనే ఉన్న మరో ఇల్లు దళవాయి గోవిందు ఇంట్లోకి వెళ్లి అక్కడ కూడా రూ.20వేల నగదును, కాలి వెండి పట్టీలు, వెండి కడియాలను దొంగలించారు..సాయంత్రం ఇంటికి వచ్చిన ఇంటి యజమానులకు ఇంటి తాళాలు పగులగొట్టినట్లు కనిపించడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరవా వద్ద వస్తువులు, దుస్తులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.. బీరువాలోవెతకగా అందులో ఉన్న నగదు, బంగారు, వెండి ఆభరణాలు కనిపించకపోయే సరికి ఇంట్లో దొంగలు పడ్డారని లబోదిబోమన్నారు..తమ ఇళ్లలో పట్టపగలు జరిగిన దొంగతనాన్ని గురించి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసారు. పోలీసులు వచ్చి సంఘటన స్థలంనుపరిశీలించారు.. ఈ మేరకు బాదితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.. పట్టపగలు ఇళ్లలో దొంగతనంజరగడం అనేది పోలీసుల పనితనానికి నిదర్శనంగా నిలుస్తోందని పలువురు విమర్శిస్తున్నారు..

## గుండెపోటు వచ్చిన వారికి గోల్డెన్ అవర్ చాల కీలకం



**కర్నూలు హాస్పిటల్, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** గుండెపోటు వచ్చిన రోగికి గంట సమయాన్ని గోల్డెన్ అవర్ చాల కీలకమైందన్నారు. కిమ్స్ హాస్పటల్ అత్యవసర విభాగాధిపతి డా.వద్ది మురళీ గత నెల నుంచి మూడుదశలుగా కిమ్స్హాస్పిటల్లో కర్నూలులో ఈ గోల్డ్ అవర్పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈసదస్సు అమెరిక్ హార్ట్ అసోసియేషన్ అధ్వర్యంలో బేసిక్ లైఫ్ సపోర్టు అడ్వాన్స్డ్ కార్డియాక్ లైఫ్ సపోర్టు కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్డెన్ అవర్లో అత్యవసర మెలకువలు పాటించడానికి ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆసుపత్రికి తరలించే లోపు కొన్ని మెలకువల ద్వారా అత్యవసర ప్రథమ చికిత్స అందించి కాపాడవచ్చన్నారు. దీన్నే వైద్య పరిభాషలో బిఎల్ఎస్ అంటారు. బిఎల్ఎస్ ద్వారా ఒకనిండు ప్రాణాన్నికాపాడగలమన్నారు. ప్రాణాపాయస్థితిలో రోగికి వీలైనంత త్వరగా సిపిఆర్ చేయాలన్నారు. జిల్లాలోని వైద్యులు, నర్సింగ్ స్టాఫ్కు ఈసదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని శిక్షణలు నైపుణ్యాన్ని అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మెనేజింగ్ డైరెక్టరు డా.సుధాకర్, డా.రఫీక్ అహమ్మద్, యూనిట్ హెడ్ డాక్టర్ సునీల్ సేపూరి, డా.నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి కమలం గూటికి

:- రోజురోజుకు పెరుగుతున్న బిజెపిలోకి వలసలు

:- వైసిపికి షాక్ ఇస్తున్న నాయకులు,కార్యకర్తలు



**ఆదోని,జూలై 3,ప్రభాతవార్త :** వైసిపి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డికి నమ్మకస్తులుగా ఉన్న ఎంపిపి,కౌన్సిలర్ వైసిపిని వీడి కమలం గూటికి చేరడంతో వైసిపి పార్టీకి షాక్ తగిలింది. బుధవారం ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షురాలు దానమ్మ,మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పంపాపతి,ధణాపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్,కుప్పగల్లు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, సంతకూడ్లూరు గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి,సంతెకూడ్లూరు ఎంపిటిసి సభ్యురాలు కమలమ్మ,బైచిగేరి మాజీ ఎంపిటిసి సభ్యులు ప్రభాకర్,గోనబావి మాజీ ఎంపిటిసి గోవిందులు వైసిపి పార్టీ నుండి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. మాజీ ఎంపిపి పంపాపతి ఆధ్వర్యంలో సంతెకూడ్లూరు,కుప్పగల్లు, ధణాపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు పట్టణంలోని కౌన్సిలర్లు చిన్న లలితమ్మతో పాటు మరికొందరు బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్థసారథి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన ఎంపిపి దానమ్మ,మాజీ ఎంపిపి పంపాపతిలు మాట్లాడుతూ నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే పార్థసారథితోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే అలాంటి సమస్యలను ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ మార్పు కోసం తనకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేశారు. తాను నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కాకుండ ప్రజా సేవకుడిలా పనిచేస్తానని తెలియజేశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు మార్గం చూపుతామన్నారు. రాష్ట్రంలో రోల్ మోడల్గా ఉండే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ,మాజీ ఎమ్మెల్యే,బిజెపి రాష్ట్ర నాయకులు ప్రకాష్జైన్,బిజెపి నాయకులు మధు,రంగస్వామి,కిట్టు,మధుసుదన్శర్మ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి తలెత్తకుండ చూడండి

:- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు,జూన్ 3,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండ చూడాలని ఆలూరు ఎమ్మెల్యే బి విరుపాక్షి ఆర్డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఆర్అండ్బి అతిథి గృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలకు 16రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా అవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎందుకు సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలూరు నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు పట్టణంలోనే తాగునీటి సమస్య ఇంత తీవ్రంగా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు. ఎల్ఎల్సి అధికారులు కాలువలకు నీటిని నింపినా ఎందుకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆరాతీశారు. నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండ ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండ సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని ఆర్డబ్ల్యుఎస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే వలసలు వెళ్లకుండ ఉన్న గ్రామాల్లోనే ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వెంకటేష్,మాదన్న,అరికెర వీరేష్,బోయ పాన్ వీరేష్,మరకట్టు యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుడిని పరామర్శించిన మాండ్ర



**నందికొట్కూరుటౌన్, జూలై 3, ప్రభాతవార్త :** పట్టణంలోని 22వ వార్డు నాయకుడు కళాకర్ను బుధవారం నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పరామర్శించారు. కళాకర్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాండ్ర శివానందరెడ్డి కళాకర్ ఇంటికి చేరుకుని పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం పని చేస్తుందని, వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, లాయర్ జాకీర్బాష, పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసుల విఫలం



**కోడుమూరు,జులై 3, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణ ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదాలు పెరిగి పోతున్నాయి. రోజు రోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణపై స్థానిక పోలీసులు ఘోరంగా విఫలమవుతున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. స్థానిక పాతబస్టాండు నుంచి కొత్త బస్టాండు వరకు ఉన్న ప్రధాన రహదారి ఇరువైపుల ఎక్కడా కూడా అనుమతించిన పార్కింగ్ ప్రాంతాలు లేక పోవడంతో ఎక్కడ పడితే అక్కడ అడ్డదిడ్డంగా ద్విచక్ర వాహనాలు,ఆటోలు,కార్లును నిలుపుతున్నారు. దీంతో ఈ మార్గాన వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇలా పెరిగిన ట్రాఫిక్ సమస్యల వల్ల ఈ మార్గాన రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నా వీటిపై స్థానిక పోలీసులు నామమాత్రంగా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పోలీసుల వైఖరి మూలంగా ఈ వారం రోజుల్లో రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వీటిలో ఒకరు తీవ్ర గాయాలకు గురికాగా మరోకరు బస్సు ఢీ కొనడంతో యువకుడు మృత్యువాతకు గురయ్యాడు. ఈ ప్రమాదాలన్నీ స్థానిక శ్రీరాముల దేవాలయం దగ్గర తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో అధికంగా రోడ్డు ఇరువైపుల వాహనాలు నిలుపుకోవడంతో రద్దీగా ఉంటున్న ఈ మార్గాన వెళ్లే వాహనాల ప్రజల ప్రాణాలకు రక్షణ కరువవుతోంది. ఇది ఇలా ఉండగా పట్టణంలో రోడ్డు ప్రమాదాలతో పాటు ఛోరీలు జరుగుతున్నా వాటిపై కూడా చర్యలు లేక పోవడం శోచనీయం.

**పోలీసుల గస్తీ ఎక్కడా..? :** కోడుమూరు పోలీసు సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు,రోడ్డు ప్రమాదాలు,ఛోరీలు యథేశ్చగా సాగిపోతున్నా.. వీటిపై నియంత్రణపై పోలీసులు నిర్వహించాల్సిన గస్తీ ఎక్కాడా కానరావడం లేదని స్థానిక ప్రజలు పెదవిరుస్తున్నారు. పగలు,రాత్రుల వేళలో కూడా పోలీసుల బూట్లు చప్పుడి వినపడడం లేదని కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో ఈ విధంగా మారిన పోలీసుల వైఖరి మూలంగా ప్రతి రోజు పోలీసులు అనుసరించాల్సిన విధులను,బాధ్యతలను విస్మరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలను గాలికొదిలేసిన వారంతా పోలీస్ స్టేషన్లోనే సర్కిల్ అధికారితో పాటు,స్టేషన్ హౌస్ అధికారి,సిబ్బంది,హోంగార్డుల సైతం ఉంటూ విధులు నిర్వహిస్తున్నడంతో స్థానిక ప్రజల ఆస్తులకు,ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన స్థానిక పోలీసులు రోజు రోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలతో పాటు,ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## స్కూటర్పై నుండి కిందపడి మహిళ మృతి



**రచ్చుమర్రి(మంత్రాలయం),జూలై 3,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో స్కూటర్పై నుండి కిందపడి ఓ మహిళ మృతి చెందింది.మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు మాలపల్లి గ్రామానికి చెందిన షేక్ మాదర్సాబ్ భార్య అయిన ముస్లిం కౌసర్బాను(37) అనే మహిళ తమసొంత గ్రామమైన కర్ణాటకలోని ఎరిగేర గ్రామానికి ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి తమ గ్రామమైన మాలపల్లికి వస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా మహిళకు మూర్ఛవ్యాధి వచ్చి స్పీడుగా వెళుతున్న స్కూటర్పై నుండి కిందపడి తీవ్ర గాయాలపాలయ్యింది.మెరుగైన వైద్యం నిమిత్తం మహిళను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మహిళ మృతి చెందినట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## మద్దూరులో దారుణ హత్య



**నంద్యాల, జూలై 3,ప్రభాతవార్త ప్రతినిధి :** పాణ్యము మండల పరిదిలోని మద్దూరులో దారుణ హత్య జరిగిన విషయం మంగళవారం రాత్రి చోటు చేసుకున్నట్లు యస్ఐ అశోక్ చెప్పారు. అయిన తెలిపిన వివరాల మేరకు పాణ్యం మండలం మద్దూరు గ్రామంలో దూదేకుల దస్తగిరి అనే వ్యక్తి హత్యకు గురి అయినట్లు చెప్పారు. నిందితుడు, మృతుడు గత నాల్గు సంవత్సరాల క్రితము వివాహేతర సంబంద విషయంలో ఘర్షన పడ్డారని చెప్పారు. అ సమయంలో అక్కడి పెద్దమనుషులు పంచాయితీ చేయడముతో ఇద్దరు గ్రామం విడి వెళ్లడము జరిగింది.అయితే ఇటీవల ఫిబ్రవరి మాసములో మృతుడు దూదేకుల దస్తగిరి గ్రామానికి చేరుకున్నాడు .దీనితో విషయం తెలుసుకున్న నిందితుడు మంగళవారము రాత్రి కత్తులతో దాడి చేసి అతికిరాతకంగా హత్య చేశారని యస్ఐ చెప్పారు.కేసు నమోదు చేసుకుని దర్దాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా శ్రీ విజయీంద్రతీర్థుల మధ్యారాధన వేడుకలు



**మంత్రాలయం,జూలై 3,ప్రభా తవార్త:** తమిళనాడు రాష్ట్రం లోని కుంభకోణంలో ఉన్న శ్రీ విజయీంద్రతీర్థుల మధ్యారాధన వేడుకలు బుధవా రం ఘనంగా జరిగాయి. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి శ్రీ విజయీంద్రతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహా పంచామృతాభిషేకం, కనకాభిషేకం,మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు.మూలరాముల పూజ నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు.అనంతరం అలంకార బ్రాహ్మణ సంతర్పణసేవ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన నంద్యాల చైర్ పర్సన్ మాబున్నీసా



**నంద్యాల, జూలై 3,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నీసా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డిని కలిశారు. సార్వత్రిక ఎన్నికల, కౌటింటు ముగిసిన పిదన రాష్ట్రంలో తెలుగు దేశం పార్టి అదికారములోకి రావడముతో జగన్ మాజీ అయి పోవడము అన్ని చకా చకా జరిగాయి.దీనితో నంద్యాల మున్సిపాల్టిలో చాలా మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ఈ అమావాశ్యము ముగిస్తే నంద్యాల మున్సిపాల్టిలో ఏమి జరుగతోందో ఎవరు చెప్పలేక పోతున్నారు. ఇలాంటి తరుణంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ను చైర్మన్ కలువడము చాలా ప్రాదాన్యత సంచరించుకుంది.బుదవారము మద్యహ్నము తాడేపల్లెలో జగన్ నివాసములో చైర్మన్ దంతులు కలిపి నంద్యాల విషయాలను జగన్కు వివరించినట్లు సమాచారముజ

## ముచ్చటగా ఐదు నెలలకే తనదైన మార్కు సాదించిన కలెక్టరు



**నంద్యాల,జూలై 3,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రికల ఎన్నికల సమయంలో నంద్యాల కలెక్టరుగా బాద్యతలు చేపట్టి ముచ్చటగా ఐదు నెలలకే తనదైన మార్కును వేసుకున్న కలెక్టరు డాక్టరుకె.శ్రీనివాసులుఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదిన నంద్యాల జిల్లా కలెక్టరుగా బాద్యతలు స్వీకరించిన అయన 5 నెలలపాటు జిల్లాకు సేవలు అందించచారు. కలెక్టరుహోదాలో అయనకు నంద్యాల తొలి పోస్టింగు కాగా జిల్లా ఏర్పడిన తర్వాత రెండవ కలెక్టరుగా అయన రికార్డు సృష్టించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడ రీ పోలింగు అనే పదానికి కనిపించకుండా అలాగే చిన్న పాటి ఘర్షనలు లేకుండా ఎన్నికలను సమర్దవంతముగా నిర్వహించారు. అలాగే కౌటింగు సమయంలో కూడా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతము నిర్వహించారు. అయితే ప్రభుత్వ ఉద్యోగము అన్న తర్వాత బదలీ సర్వసాదారణము అందుకే అయనను ప్రభుత్వం జూలై 2వ తేదిన బదలీ చేస్తు ఉత్వర్వులు జారీ చేసింది. ఈయన స్థానములో కలెక్టరుగా గుంటూరులో ఉన్న జేసి ఉన్న రాజకుమారిని నియమించారు.